విలేకరుల సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

కేటీఆర్‌ను విమర్శించే స్థాయి స్వామికి లేదు

బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకన్న

గూడూరు, నవంబర్ 26: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను విమర్శించే స్థాయి, హక్కు కత్తి స్వామికి లేదని పార్టీ టౌన్ అధ్యక్షుడు చీదురు వెంకన్న అన్నారు. మంగళవారం గూడూరులోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబాబాద్‌లో ధర్నాకు వచ్చిన కేటీఆర్‌పై విమర్శలు చేసిన స్వామి తాను ఏపార్టీలో ఉన్నాడో తనకు తెలుసా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌పార్టీ కార్యక్రమాలకు స్వామిని పిలవడంలేదని, పార్టీ పేరు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడినని చెప్పుకుని సెటిల్‌మెంట్లు చేస్తున్నాడని విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కత్తి స్వామి ఏపార్టీకి ఓటు వేశాడో గుర్తు తెచ్చుకోవాలన్నారు. 'బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గిట్టుబాటు ధర, రైతు బంధు, రైతు బీమా ఇచ్చింది కనిపించలేదా? అని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహబూబాబాద్‌లో గిరిజన భూములు తీసుకుని ఎకరానికి రూ.24లక్షలు చెల్లించి ఆ భూముల్లో ప్రజల అవసరాల కోసం కలెక్టర్ కార్యాలయం, మెడికల్ కళాశాల ఏర్పాటు చేసిందన్నారు. స్థాయిని మరిచి చౌకబారు విమర్శలు చేయొద్దని, హుందాగా ఉండాలని సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్‌రావు, మాజీ వైస్ ఎంపీ ఆరె వీరన్న, మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు రహీం, సీనియర్ నాయకులు కఠారిసింగ్, దేవేంద్రాచారి, సంపంగి రాములు, ఎడ్ల రమేశ్, సురేశ్‌నాయక్, బోడ ఎల్లయ్య, ఎండీ హైమద్ పాల్గొన్నారు.

డోర్నకల్: బంజరలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోవాలి

డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

డోర్నకల్/ కురవి/ నర్సింహులపేట, నవంబర్ 26: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్మి మద్దతు ధర పొందాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ అన్నారు. మంగళవారం డోర్నకల్ మండలంలోని మన్నెగూడెం, పెరుమాండ్ల సంకీస, తోడేళ్లగూడెం, వెన్నారం, బంజర గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు, డోర్నకల్‌లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. తోడేళ్లగూడెంలో నూతన గ్రామ పంచాయతీ భవనానికి సీసీరోడ్డు, వెన్నారంలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని, త్వరలోనే రైతు భరోసా అందిస్తామన్నారు. ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మహిళా క్యాంటీన్‌లో భోజనం చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, పీఏసీఎస్ చైర్మన్ కొండపల్లి సీతారాంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కోటిలింగం, ఏపీఎం శంకర్, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ కృష్ణవేణి పాల్గొన్నారు. అదేవిధంగా కురవి మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజ్), రాజోలు, చింతపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని తెలిపారు. ఈ క్రమంలో రాజోలు గ్రామంలోని సమస్యలను వివరిస్తూ సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. నర్సింహులపేట మండలంలోని వంతడపలలో జీపీ భవన నిర్మాణం కోసం భూమి పూజ, నర్సింహులపేటలో పీఏసీఎస్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. 10 ఎకరాల వరకు రైతు భరోసా త్వరలో అందిస్తామని, సంక్రాంతి నాటికి పూర్తిస్థాయిలో రూ.2లక్షల రుణామాఫీ చేస్తామని పేర్కొన్నారు. డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ సంపేట రాము పాల్గొన్నారు. చిన్నగూడూరులోని గిరిపురంలో రూ.20 లక్షలతో పంచాయతీ భవనం, నీలికుర్తిలో రూ.12లక్షలతో నిర్మించనున్న అంగన్‌వాడీ భవనాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఆయా సమావేశాల్లో మాట్లాడారు. కాగా, మధ్యాహ్నం 1:30 గంటలకు కార్యక్రమం ఉండగా సాయంత్రం 5:30గంటలకు ఎమ్మెల్యే హాజరవడంతో గ్రామస్తులు, కార్యకర్తలు పడిగాపులు కాసి అసహనం వ్యక్తం చేశారు.

గార్ల: బీఆర్ఎన్ తండాలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

గార్ల సమగ్రాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే కనకయ్య

గార్ల/ బయ్యారం, నవంబర్ 26: గార్ల మండల సమగ్రాభివృద్ధి కృషి చేస్తామని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం రూ.20లక్షలతో సీతంపేట నూతన గ్రామ పంచాయతీ భవనం, బీఆర్ఎన్ తండాలో రూ.60లక్షలతో అంతర్గత రోడ్లు, అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. పేదలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. రైతులకు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వడ్ల మూడి దుర్గాప్రసాద్, ఎంపీడీవో మంగమ్మ, మాజీ జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి, నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా బయ్యారం మండలంలోని బాలజీపేట, లక్ష్మీనర్సింహాపురం, రామచంద్రాపురం, కట్టుగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. బయ్యారంలో ఫారెస్ట్ కార్యాలయానికి వెళ్లే రహదారి నిర్మాణానికి, రామచంద్రాపురంలో అంగన్‌వాడీ కేంద్రం భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన చేసి మాట్లాడారు. సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

CHANGE OF REGISTERED OFFICE ADDRESS

SABIO INFOTECH PRIVATE LIMITED, a Private Limited Company, registered under the Companies Act, 2013, bearing Corporate Identity Number (CIN): **U72900AP2017PTC104910.**
We hereby notify that the Registered Office of SABIO INFOTECH PRIVATE LIMITED has been shifted to a new address with effect from **26-04-2024.** The new address is as follows.
New Registered Office Address:
1734 Metro Pillar, Beside Big C Mobile Store, V Square building 2nd floor, Madhapur, Hyderabad, Ranga Reddy (D), Hyderabad-500033.
All future correspondence should be sent to the new address. Kindly update your records accordingly.
For and on behalf of the Board of Directors,
SABIO INFOTECH PRIVATE LIMITED
Sd/- **NARAINAIN ADAVALA** Managing Director

VAAGDEVI PHARMACY COLLEGE AUTONOMOUS
(Sponsored by Viswambhara Educational Society)
Approved by PCI, Affiliation to JNTUH
P.O. Bollikunta, Warangal-506 005 (Telangana State).
Cell: 7799096969
email: principalpharmacy@vaagdevi.edu.in, vaagdevipharmacy@gmail.com

NOTIFICATION FOR FACULTY RECRUITMENT PROFESSORS, ASSOCIATE PROFESSORS & ASSISTANT PROFESSORS

Faculty Positions in the following Departments
Pharmaceutics, Pharm. Analysis / Chemistry, Pharmacy Practice, Pharm.D, Pharmacology & Pharmacognosy
ELIGIBILITY & PAY SCALE: AS PER PCI NORMS
Interested Candidates may attend along with their resumes and original certificates, Pan, Aadhar, Three Pass port size photos on or before 29-11-2024.
Date: 26-11-2024 **Sd/- Secretary & Correspondent**
WWW.VAAGDEVIPHARMACYCOLLEGE.COM

రాజ్యాంగ హక్కుల రక్షణ కోసం పోరాడాలి

- జిల్లాలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం
- అంబేద్కర్ చిత్రపటం, విగ్రహాలకు నివాళి
- పాల్గొన్న ప్రముఖులు, నాయకులు

మహబూబాబాద్ రూరల్: బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కిషన్‌నాయక్, నాయకులు

మహబూబాబాద్ రూరల్/ తొర్రూరు/ గార్ల, నవంబర్ 26: భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను జిల్లాలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రముఖులు అంబేద్కర్ చిత్రపటం, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోత్ కిషన్ నాయక్ పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగ హక్కుల కోసం ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని అన్నారు. అసమానతలు లేని సమాజం కోసం ప్రత్యేక కృషి చేయాలన్నారు. కంబాలపల్లి పాఠశాల విద్యార్థులకు హెచ్ఎం రమేశ్ ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. భూక్యా మోహన్, దుడ్డెల రామ్మూర్తి, లక్ష్మణ్, సతీశ్, సురేశ్, రమేశ్, యాకన్న పాల్గొన్నారు. గార్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ రాజకుమారి నివాళులర్పించి మాట్లాడారు. అధ్యాపకులు రవీందర్, సోమన్న, జోగ్య నాయక్, నాగేశ్వరరావు, శ్రీనివాస్, సుజాత, సంధ్యా పాల్గొన్నారు. తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. భారత రాజ్యాంగం విశిష్టత ఎంతో గొప్పదని పేర్కొన్నారు. చెర్లపాలెం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు వేడుకల్లో పాల్గొన్నారు. అధ్యాపకులు నారాయణ, నరసయ్య, రామబ్రహ్మచారి, రాజేశ్, ఆలీ, రాజు, ఇన్‌చార్జి హెచ్ఎం తనుజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గూడూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ పరశురాములు విద్యార్థులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి చిట్టిబాబు, లెక్చరర్స్, విద్యార్థులు పాల్గొన్నారు. నెల్లికుదురు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఎస్ ప్రోగాం ఆఫీసర్ అనిల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

డోర్నకల్: అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీఈవో రవీందర్‌రెడ్డి

ప్రతి ఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలి

డీఈవో రవీందర్‌రెడ్డి

మహబూబాబాద్ రూరల్/ డోర్నకల్, నవంబర్ 26: దాతృత్వం గొప్ప గుణమని, నిరుపేద విద్యార్థులకు సాయం అందించాలని డీఈవో రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మాధవాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మానుకోట పట్టణానికి చెందిన సంకా సిద్ధాంత్ పదో తరగతి విద్యార్థుల అల్పాహారం కోసం మూడు నెలలకు సరిపడే విధంగా రూ.15వేల చెక్కును డీఈవోకు అందజేశారు. ఈ సందర్భంగా సిద్ధాంత్‌కు డీఈవో అభినందనలు తెలిపారు. విద్యార్థులు సౌకర్యాలను వినియోగించుకొని పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని డీఈవో సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం సంకా భద్రి నారాయణ, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, హెచ్ఎంల సంఘం జిల్లా అధ్యక్షుడు లచ్చిరాంనాయక్, ఉపాధ్యాయులు స్నేహలత, రమాదేవి, సుజాత, సౌభాగ్య పాల్గొన్నారు. అదేవిధంగా సీరోలు మండలం మన్నెగూడెం జడ్పీహెచ్ఎస్ పాఠశాల అవరణలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి డీఈవో పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఎంఈవో లచ్చిరాం, హెచ్ఎం విత్తనాల సుధాకర్, ఎఫ్ఏవో బుచ్చయ్య పాల్గొన్నారు. చిల్కోడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. హెచ్ఎం వీరభద్రరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. డోర్నకల్ మండలం వెన్నారం ప్రభుత్వం పాఠశాలను డీఈవో రవీందర్‌రెడ్డి తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం, రికార్డులను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడి సామర్థ్యాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలనారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

మహబూబాబాద్ ఎమ్మెల్యే రళీనాయక్

కేసముద్రం: అంగన్‌వాడీ భవన నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మురళీ నాయక్

కేసముద్రం/ఇనుగుర్తి/నెల్లికుదురు/మహబూబాబాద్ రూరల్/గూడూరు, నవంబర్ 26: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని కేసముద్రం విలేజిలో రూ.12 లక్షలతో అంగన్‌వాడీ భవనం, పెనుగొండలో రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సింగిల్‌విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్‌రెడ్డి, నాయకులు ఉన్నారు. ఇనుగుర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 21 మంది లబ్ధిదారులకు తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే మురళీనాయక్ కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరైన రూ.10లక్షల సీసీరోడ్డు పనులను ఇనుగుర్తి, లాలుతండా జీపీలో ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఎంపీడీవో క్రాంతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి పాల్గొన్నారు. నెల్లికుదురు మండలం హేమ్లాతండాలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం, రత్తిరాంతండాలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అన్ని గిరిజన తండా జీప్లీ అంగన్‌వాడీ, జీపీ భవనాల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అలాగే, మహబూబాబాద్ మండలం సోమ్లా తండాలో జీపీ భవనం, ఉత్తరతండాలో అంగన్‌వాడీ బిల్డింగ్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్, ఏరియా దవాఖానలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ప్రారంభించారు. గూడూరు పంచాయతీ అదనపు భవనానికి, లైన్‌తండాలో అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంపస్థాన చేశారు.

'ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్'కు అంజయ్య

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 26: జార్ఖండ్‌లోని రాంచీలో జనవరి 13 నుంచి 17వరకు జాతీయస్థాయి ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌కు జిల్లా నుంచి బాంబ్ స్క్వాడ్ కానిస్టేబుల్ అంజయ్య ఎంపికయ్యాడని ఏఎస్పీ చెన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి బాంబ్ స్క్వాడ్ తనిఖీల్లో భాగంగా రూం సెర్చ్ విభాగానికి అంజయ్య ఎంపికయ్యాడని, అంజయ్యకు పోలీస్ అధికారులు అభినందనలు తెలిపారు.

'రైతు భరోసా' అందించాలి

కేసముద్రం, నవంబర్ 26: రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పంట పెట్టుబడి కోసం రైతు భరోసాను వెంటనే అందించాలని ఎంసీపీఐ జిల్లా కమిటీ సభ్యులు మర్రిపల్లి మెగిళి, జాటోత్ బిచ్చానాయక్ అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం డీటీ ఎర్రయ్యకు వారు వినతిపత్రం అందించి మాట్లాడారు. రైతు రుణమాఫీ పూర్తి చేయాలని, ఆసరా పింఛన్లు పెంచాలని, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, కొత్త రేషన్‌కార్డులు అందించాలని, మహిళలకు నెలకు రూ.2500 ఇవ్వాలని, ఉపాధి కూలీలకు ఏడాదికి రూ.12 వేలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజేశ్వర్‌రావు, సదామోహన్, కుమారస్వామి, లక్ష్మి, నరసయ్య, రమేశ్ ఉన్నారు.

యూటీఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

డోర్నకల్, నవంబర్ 26: కురవిలో డిసెంబర్ ఒకటిన నిర్వహించనున్న టీఎస్ యూటీఎఫ్ 5వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఫెడరేషన్ మండల అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, జిల్లా అడిట్ కమిటీ కన్వీనర్ జీ వివేక్, మండల ప్రధాన కార్యదర్శి శివప్రసాద్ అన్నారు. మంగళవారం డోర్నకల్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం టీచర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు.

వివాహిత అదృశ్యం

నెల్లికుదురు, నవంబర్ 26: వివాహిత అదృశ్యమైనట్లు కేసు నమోదైందని ఎస్సై చిర్ర రమేశ్‌బాబు తెలిపారు. మండలంలోని దుర్గాభవాని పంచాయతీ పరిధి భగ్నతండాకు చెందిన జాటోత్ బుజ్జి(దుజీ) ఈ నెల 24న ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. బంధువుల ఇంట్లో వెతికినా ఆచూకి దొరకలేదని, తన భార్యకు మతిమరుపు ఉన్నదని భర్త దేమ పేర్కొన్నాడు. అతడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేశ్‌బాబు తెలిపారు.

గోవిందాపురంలో రజిత..

రజిత(ఫైల్)

గూడూరు: కుటుంబ గొడవ కారణంగా మహిళ అదృశ్యమైనట్లు ఎస్సై గిరిధర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. మండలంలోని గోవిందాపురానికి చెందిన ధరావత్ రజిత(35), భర్త రమేశ్ మధ్య గొడవ జరిగింది. ఈనెల 24న ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని రజిత తండ్రి బానోత్ లచ్చిరాం తెలిపాడు. లచ్చిరాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల నిరసన

బయ్యారం/ నెల్లికుదురు, నవంబర్ 26 : సమగ్ర సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు మంగళవారం కస్తూర్బా విద్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం తమను రెగ్యులర్ చేయాలని, లేకుండా సమ్మె చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లా అధికారులకు సమ్మె నోటీసు అందిస్తున్నట్లు తెలిపారు. సిబ్బంది బాబులార్, రమేశ్, కవిత పాలొన్నారు. అదేవిధంగా నెల్లికుదురులోని సమగ్ర శిక్ష ఉద్యోగులు భోజన సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాలతో విధులు నిర్వర్తిస్తున్న తమకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.వీరస్వామి, రవి, బీ కవిత, జే కవిత, కంప్యూటర్ ఆపరేటర్ హెచ్ ఉపేందర్ పాల్గొన్నారు.

బయ్యారం: నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

మిత్రుల కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ

స్నేహితుడి కుటుంబానికి నిత్యావసర వస్తువులు అందజేస్తున్న మిత్రులు

గూడూరు, నవంబర్ 26: వివిధ కారణాలతో మృతిచెందిన స్నేహితుల కుటుంబాలకు మిత్రులు ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 2005-06లో పదో తరగతి చదువుకున్న స్నేహితులు ఇటీవల తమ బ్యాచ్‌లో వివిధ కారణాలతో చనిపోయిన 9మంది మిత్రుల కుటుంబాలను మంగళవారం పరామర్శించారు. ప్రతి కుటుంబానికి 50కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో భూక్యా సురేశ్, నీలపూరి వెంకన్న, గడీల కార్తీక్, చారీ, సుధాకర్, ప్రవీన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియ పారదర్శకం : కలెక్టర్

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 26: ఈవీఎంలపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు విశ్వనీయతకు, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని రుజువు చేసిందని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈవీఎంలపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు ఏ పాల్ చేసిన ప్రజాహిత వ్యాజ్యాన్ని సుప్రీం కోర్టు కొట్టి వేసిందన్నారు. ఓటర్లలందరూ ఎన్నికల ప్రక్రియలో భారత ఎన్నికల సంఘంపై నమ్మకం కలిగి ప్రజాస్వామ్యం ప్రాతిపదికన నిర్వహించే ఎన్నికల్లో చురుకుగా పాల్గొనాలని కలెక్టర్ పేర్కొనారు.

హస్తినాపురం కాలనీలో చోరీ

6 తులాల బంగారం, రూ.60వేల నగదు అపహరణ

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 26: పట్టణంలో చోరీ జరిగింది. దుండగులు బంగారం, నగదును ఎత్తుకెళ్లారు. బాధితురాలు తెలిపిన కథనం ప్రకారం.. హస్తినాపురం కాలనీలో నివాసముంటున్న కోడి శోభ సోమవారం ఉదయం భర్త అనారోగ్యంతో బాధపడుతుండగా ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌లో దవాఖానకు తీసుకెళ్లారు. రాత్రి ఆలస్యం కావడంతో అక్కడే ఉన్నారు. మంగళవారం ఉదయం పని మనిషి వచ్చి చూసే సరికి ఇంటి తాళం పగులగొట్టి ఉన్నదని, వెంటనే పక్కన ఉన్న వారికి తెలుపగా, వారు వెళ్లి చూశారని, ఇంట్లోని రూ.60వేల నగదు, ఆరు తులాల బంగారం దొంగలు ఎత్తుకెళ్లినట్లు పేర్కొన్నారు. టౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.

దివ్యాంగుల మండల కమిటీ ఎన్నిక

చంద్రయ్య

ఇనుగుర్తి, నవంబర్ 26: దివ్యాంగుల ఇనుగుర్తి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తుల మత్సార్ ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా మంద చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా బీ సాగర్, ప్రధాన కార్యదర్శిగా ముత్యాల సుజాత, సహాయ కార్యదర్శిగా దాసరి రజిత, కోశాధికారిగా ఓ పూర్ణచంద ఎన్నికయ్యారన్నారు.

ఇనుగుర్తి మండల పరిషత్ కార్యాలయ ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ

ఇనుగుర్తి, నవంబర్ 26: నూతనంగా ఏర్పాటైన ఇనుగుర్తి మండలానికి మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఏర్పాటుకు మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.14 గ్రామ పంచాయతీలతో ఈ నూతన మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లుగా జీవో నంబర్ 67ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ స్టేషన్‌ను కూడా మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

అదానీ వ్యవహారాలపై విచారణ జరిపించాలి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 26: అదానీ ముడుపుల వ్యవహారంపై ఈడీ, సీబీఐతో విచారణ జరిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సూర్ణపు సోమయ్య అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిపక్షాల ప్రతినిధులు, బీజేపీయేతర ప్రభుత్వాల్లో ఆరోపణలు వస్తే అడ్డగోలు విచారణ చేశారని, ఇప్పుడు అదానీ గ్రూప్ నిబంధనలు ఉల్లంగించిందని, వెంటనే విచారణ చేయాలన్నారు. సీతారాం నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, రజాక్, మహేందర్, లాలయ్య పాల్గొన్నారు.

సీఐటీయూ మండల నాయకుడు మృతి

గార్ల, నవంబర్ 26: మండల కేంద్రానికి చెందిన హమాలీ కార్మికుడు, సీఐటీయూ మండల నాయకుడు దొడ్డ నంద (32) మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు. అతడి మృతదేహంపై సీఐటీయూ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అంబటి వీరస్వామి, ఉప్పరి మల్లయ్య, పవీణ్‌కుమార్, సర్వర్, కోటయ్య, సీపీఎం మండల కార్యదర్శి సత్యవతి, వంగూరి వెంకటేశ్వర్లు ఉన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 26: ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని అనంతారం ఆదర్శ పాఠశాల విద్యార్థులకు షీటీం ఎస్సై సునంద ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఆకతాయిలు ఇబ్బంది పెడితే వెంటనే షీటీం బృందాన్ని సంప్రదించాలని, సమాజంలో మహిళలు, బాలికలు ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం భరోసా సేవలు, పోక్సో చట్టాల గురించి విద్యార్థులక